



సీఎంగా ప్రమాణం చేస్తున్న చంద్రబాబునాయుడు



చంద్రుడి పట్టాభిషేకానికి..

ప్రభంజనం

- కేసరపల్లికి భారీగా కూటమి శ్రేణులు
- కార్యకర్తలతో కిక్కిరిసిన.. ఎన్‌హెచ్ - 16

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/గన్నవరం): చంద్రుడి పట్టాభిషేకానికి జన ప్రభంజనం తోడైంది. ప్రమాణ స్వీకారమహోత్సవానికి ఊరూ వాడా ఏకమై కేసరపల్లికి కదలి వచ్చింది. ప్రమాణస్వీకారం ముగిసే వరకు కూడా ప్రజలు ప్రవాహంలా వస్తూనే ఉన్నారు. తొక్కిసలాటలకు ఆస్కారం లేకుండా జాతీయ రహదారిపై పోలీసు లు బారికేడ్లు ఏర్పాటు చేసి నిలువరించే ప్రయత్నం చేసినా.. తమ అభిమాననేతను చూడనివ్వరా అంటూ వాటిని తోసుకుని మరీ చొచ్చుకు వచ్చారు. అరలక్ష మందికి మాత్రమే గ్యాలరీలు ఏర్పాటు చేసినా.. మరో లక్ష మంది జనం అదనంగా తరలి వచ్చారు. వచ్చేవాళ్ళు, వెళ్ళేవాళ్ళతో జాతీయ రహదారి ఎన్‌హెచ్ - 16 రద్దీగా మారిపోయింది. పాస్‌లున్న వీవీఐపీలు, వీఐపీలు గ్యాలరీల్లో కూర్చునే అవకాశం దక్కలేదు. అయినా తమ అభి మాన నేత కోసం నుంచుని ఎల్‌ఈడీ స్ర్కీన్ల మీద వీక్షించారు. ప్రమాణ స్వీకారాన్ని ప్రత్యక్షంగా వీక్షిం చటం సాధ్యం కాని వారంతా జాతీయ రహదారి వెంబడి ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్ర్కీన్లపై కార్యక్ర మాన్ని వీక్షించారు. ప్రతి ఎల్‌ఈడీ స్ర్కీన్ దగ్గర టెంట్లు ఏర్పాటు చేయటంతో ప్రజలు అక్కడే కూర్చుని ప్రమాణ స్వీకారం ఆద్యంతం వీక్షించారు. ఎల్‌ఈడీ స్ర్కీన్ల దగ్గర ఉన్న జనాలు కూడా మినీ సభలను తలపించాయి.



తుళ్లూరు శిబిరం వద్ద మహిళల సంబరాలు



గన్నవరం వద్ద జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్

అమాత్యులయ్యారు..

- మూడు జిల్లాలు.. నలుగురు మంత్రులు
- ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ముగ్గురికి చోటు
- బాపట్ల జిల్లా నుంచి గొట్టిపాటి రవికి అవకాశం
- ఊరూ వాడా ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలు

..అనే నేను అంటూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు, మంత్రుల ప్రమాణ స్వీకారాలను జిల్లావ్యాప్తంగా తిలకించిన కూటమి శ్రేణుల, సామాన్య ప్రజల సంబరాలు అంబరాన్ని అంటాయి. తొలుత చంద్రబాబు అనంతరం మంత్రులు కృష్ణా జిల్లా కేసరపల్లిలో బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. అదే సమయంలో ప్రమాణ స్వీకారోత్స వాన్ని ప్రజలు తిలకించేందుకు ఎక్కడికక్కడ ముఖ్య కూడళ్లలో ప్ర భుత్వం ఎల్‌ఈడీ స్ర్కీన్లు ఏర్పాటు చేసింది. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా తమ నేతల ప్రమాణ స్వీకారాలను కేరింతలు కొడుతూ తిలకించారు. ఇక ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ముగ్గురికి, బాపట్ల జిల్లా పరిధి నుంచి ఒకరికి మంత్రి వర్గంలో చోటుదక్కింది. టీడీపీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యే లుగా గెలిచిన లోకేశ్(మంగళగిరి) అన గాని సత్య ప్రసాద్ (రేపల్లె), గొట్టిపాటి రవికుమార్(అద్దంకి), జనసేన నుంచి పోటీ చేసిన నాదెండ్ల(తెనాలి)లను చంద్రబాబు తన మంత్రి వర్గంలో చేర్చుకున్నారు. వీరి చేత గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అదే సమయంలో వారివారి నియోజక వర్గాలతో పాటు జిల్లా వ్యాప్తంగా కూటమి శ్రేణులతో పాటు సామాన్య ప్రజలు కూడా మిఠాయిలు పంచుకుని టపాకాయలు కాల్చి ఆనందో త్సాహాలు ప్రదర్శించారు. తమ నేతల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని మంత్రుల అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

మంగళగిరి, రేపల్లె / గుంటూరు, బాపట్ల, తెనాలి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): చంద్రబాబు ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మంత్రి వర్గంలోకి గుంటూరు నుంచి ఇద్దరు, బాపట్ల జిల్లా నుంచి ఇద్దరికి చోటు దక్కింది. మొత్తంమీద మూడు జిల్లాలు నలుగురికి మంత్రి పదవులు దక్కాయి. కృష్ణా జిల్లా కేసరపల్లి వేదికగా వీరింతా బుధవారం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే సమయంలో ఆయా నియోజకవర్గాలతో పాటు జిల్లా వ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. గత టీడీపీ ప్రభుత్వంలో లోకేశ్ మంత్రి పదవిని చేపట్టారు. ప్రజాక్షేత్రంలో గెలవాలన్న ఆయన కలను మంగళగిరి వాసులు ఈ సారి నెరవేర్చారు. అత్యధిక మెజార్టీతో గెలిచిన లోకేశ్‌ను చంద్ర బాబు మంత్రిగా ఎంపిక చేశారు. సామాజిక సమీకరణలో భాగంగా బీసీలకు పెద్ద పీట వేయాలని చంద్రబాబు భావించడంతో అనూహ్యంగా అనగాని సత్యప్రసాద్‌ను అదృష్టం వరించింది. సత్యప్రసాద్ రేపల్లె ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసి మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. వరుసగా ఐదుసార్లు గెలిచి ఓటమెరుగని నేతగా గుర్తింపుపొందిన అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కష్టాన్ని గుర్తించిన చంద్రబాబు ఆయన్ను మంత్రి వర్గంలోకి తీసుకున్నారు.

లోకేశ్.. రెండో సారి..ఎన్నో లక్ష్యాలు

మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేశ్ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలను చేపట్టడం ఇది రెండోసారి. మంగళగిరి నుంచి ఎమ్మెల్యేలుగా మంత్రి పదవులు నిర్వహించిన వారిలో లోకేశ్ మూడో వ్యక్తి. లోకేశ్ 2016లో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, ఐటీశాఖమంత్రి శాఖలను నిర్వహించారు. మంగళగిరిలో ఐటీ పార్కును ఏర్పాటు చేయించి కొన్ని ఐటీ పరిశ్రమలను మంగళగిరి, గన్నవరం ప్రాంతాలకు తీసుకొచ్చారు. మంగళగిరిని ఐటీ హబ్‌గా, మరో గచ్చిబౌలిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేశారు. మంగళగిరి నియోజకవర్గంపై అవగాహన ఏర్పాటు చేసుకున్న లోకేశ్ దేశంలోనే మంగళగిరిని ఓ ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే పట్టుదలతో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన మంత్రి కావడం మంగళగిరి ప్రజల అదృష్టంగానే భావించాలి. లోకేశ్.. తనకు 53,350 ఓట్ల మెజారిటీ కావాలని అభ్యర్థించగా 91,500 ఓట్ల రికార్డు మెజారిటీని ఇచ్చి ఘనంగా ఆశీర్వదించారు. దీంతో మంగళగిరి అభివృద్ధిపై లోకేశ్ పట్టుదల మరింతగా పెరిగింది. మంగళగిరిలో సాధ్యమైనన్నీ ఐటీ పరిశ్రమలను నెలకొల్పడంతో పాటు ఇతర ఉపాధి పరిశ్రమలను ప్రోత్సహించాలని లోకేశ్ భావిస్తున్నారు. మంగళగిరిని గోల్డ్‌హబ్‌గా మార్చి వేలాదిమంది స్వర్ణకారులకు చేతినిండా పని కల్పించేలా చర్యలు చేపట్టనున్నారు. చేనేత ఉత్పత్తులకు జాతీయస్థాయిలో మంచి ప్రాచుర్యాన్ని తీసుకురావడంతోపాటు మరిన్ని వీవర్స్‌శాలలను స్థాపించి నేతన్నలను అన్నివిధాలుగా ఆదుకునేందుకు కార్యాచరణను చేపట్టారు. మంగళగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకుంటున్నారు.



నాడు స్పీకర్.. నేడు మంత్రిగా నాదెండ్ల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభాపతిగా చేసిన నాదెండ్ల మనోహర్‌కు నూతన మంత్రివర్గంలో మంత్రిగా పదవి లభించింది. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు కుమారుడైన మనోహర్ రాజకీయ పరంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తెనాలి నుంచి మూడోసారి విజయం సాధించిన మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్‌కు మంత్రిగా అవకాశం దక్కటంతో తెనాలిలో ఆనందం వెల్లువెత్తుతోంది. 2004 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన మనోహర్ తొలిసారిగా 2004 ఎన్నికల్లో తెనాలి నుంచే కాంగ్రెస్ తరఫున పోటీ చేసి విజయం సాధించారు. 2009 లోనూ కంగ్రెస్ తరఫునే పోటీలో నిలిచి రెండోసారి కూడా విజయాన్ని దక్కించుకున్నారు. అప్పుడే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు స్పీకర్‌గా వ్యవహరించారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో ఆయన అపజయం పొందారు. 2019 ఎన్నికల నాటికి జనసేనలో చేరి, పోటీలో నిలిచి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో కూటమి తరఫున తెనాలి సీటును దక్కించుకున్న ఆయన గతంలో తెనాలి ఎన్నికల చరిత్రలో ఎవరికీ దక్కనంతగా 48,112 మెజారిటీ సాధించారు.



వీరిద్దరూ కూడా మంత్రి పదవులు పొందడం తొలి సారి కావడం విశేషం. చంద్రబాబు నూతన మంత్రివర్గంలో తెనాలికి ప్రాధాన్యం ఇచ్చారు. మంత్రివర్గంలో జనసేన నుంచి ముగ్గురికి చోటు ఇవ్వగా వారిలో నాదెండ్ల మనోహర్ ఒకరు. మొదటి నుంచి మంత్రివర్గంలో మనోహర్‌కు స్థానం ఉంటుందన్న ఊహాగానాలు రాగా, దానిని నిజం చేస్తూ చంద్రబాబు అవకాశం కల్పించారు.

తీర ప్రాంతం నుంచి అనగానికి..



హ్యాట్రిక్ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌కు అమాత్య యో గం దక్కింది. బీఎస్సీ, కంప్యూటర్స్ చదవిని సత్యప్రసాద్ మాజీ ఆర్థిక మంత్రి అనగాని భగవంతరావు సోదరుడు రం గారావు కుమారుడు. తీర ప్రాంత నియోజకవర్గమైన రేపల్లె నుంచి సత్యప్రసాద్ 2014, 2019, 2024లో వరుస విజయాలతో హ్యాట్రిక్ సాధించారు. బాపట్ల జిల్లా పరిధి లోనే అనగాని 40వేల పైచిలుకే అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించారు. సత్యప్రసాద్‌కు మంత్రిగా అవకాశం దక్కడంతో తీర ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2019లో వైసీపీ సునామీలో కూడా రేపల్లె నుంచి ఆయన అత్యధిక మెజార్టీతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో విజయ కేతనం ఎగురవేశారు. తీర ప్రాంతంలో అప్పట్లో కూ చినపూడి నుంచి టీడీపీ తరఫున గెలిచిన ఈవూరి సీతారావమ్మ మంత్రి పదవి నిర్వహించగా ఆ తర్వాత కూటమి ప్రభుత్వంలో రేపల్లె నుంచి గెలిచిన సత్యప్రసాద్‌కు మం త్రి పదవి దక్కింది.

ఓటమెరుగని రవి.. మంత్రిగా..



ఓటమెరుగని నేతగా కీర్తి గడించిన అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తొలిసారిగా చంద్రబాబు మంత్రివర్గంలో చోటు దక్కింది. వైసీపీ హయాంలో ఆయనను రకరకాలుగా వేధిం చారు. క్వారీలు మూయించారు.. వందల కోట్ల జరిమానాలు విధిం చారు.. కేసులు పెట్టారు.. పార్టీ మారాలని అనేక రకాలుగా ఒత్తిళ్లు పెట్టారు.. వైసీపీ వేధింపుల ధాటికి పూర్తిగా వ్యాపారాల నుంచే తప్పుకునే పరిస్థితి రవికుమార్‌కు ఏర్పడింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అన్నింటినీ తట్టుకుని నిలబడ్డారనే పేరును అటు కార్యకర్తల్లోనూ, ఇటు పార్టీ అధినేత దగ్గర రవికుమార్ తెచ్చుకోగలిగారు. గొట్టిపాటి కష్టాలను గుర్తించిన చంద్రబాబు ఆయనకు మంత్రి పదవి కట్టబెట్టారు. అద్దంకి నుంచి గొట్టిపాటి వరుసగా ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2004లో మార్టూరు నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గొట్టిపాటి అసెంబ్లీలోకి అడుగుపెట్టారు . నియోకవర్గాల పునర్విభజన అనంతరం అద్దంకి నుంచి 2009, 2014, 2019, 2024లో గెలుపొందారు.

ఊరంతా..

ఉత్సాహం

- సంబరాల్లో మునిగి తేలిన ప్రజలు

చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం ఊరంతా పండుగలా జరిగింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి శ్రేణులతో పాటు సామాన్య ప్రజలు సంబరాలు చేసుకున్నారు. యువకులు ద్విచక్ర వాహనాలతో సందడి చేశారు. కేసరపల్లి వెళ్లలేని వారి కోసం అనేక ప్రాంతాల్లో భారీ ఎల్‌ఈడీ స్ర్కీన్లు ఏర్పాటు చేయగా వేలాదిమంది కార్యకర్తలు, ప్రజలు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు. అక్కడే సంబరాలు చేసుకున్నారు. ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. చాలా చోట్ల మధ్యాహ్న విందు క్యాక్రమాలు చేపట్టారు. కాగా ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి వేలాది వాహనాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ప్రమాణ స్వీ కార కార్యక్రమానికి కేసరపల్లికి తరలి వెళ్లాయి. దీంతో కాజ టోల్‌గేటు వద్ద, తాడే పల్లి వారధి వద్ద ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచి పోవడంతో ముందుకు వెళ్లే అవకాశం లేకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. రాజధాని గ్రామాల్లో మహిళలు, రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తుళ్లూరు, మందడం దీక్షా శిబిరాల్లో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్ర్కీన్ల వద్ద చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని వీక్షించారు. చంద్రబాబు ప్రమాణం చేస్తున్న సమయంలో వారు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. 'న్యాయం గెలి చింది.. అమరావతి నిలిచింది' అంటూ రోడ్ల మీదకు వచ్చి సంబరాలు చేసు కున్నారు. చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలుపుతూ అమరావతి ఇసుక పడవల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో వినూత్నంగా కృష్ణానదిలో పడవులతో ప్రదర్శన జరిగింది. చంద్రబాబు నిలువెత్తు కటౌట్, పవన్‌కళ్యాణ్, లోకేశ్ బ్యానర్లు, కూటమి పార్టీల జెండాలతో పడ వులను అలంకరించిన పడవులతో మంతెన ఆశ్రమం నుంచి ప్రకాశం బ్యారేజి వరకు ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు రాకతో అమరావతి అభివృద్ధితో పాటు అందరికీ ఉపాధి లభిస్తుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. పలు గ్రామాలు, పట్టణాల్లో కూటమి శ్రేణులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని తమ నేతలకు మంత్రి పదవి రావడంపై ఆనందం వెలిబుచ్చారు. సైకో జగన్ పీడ రాష్ట్రానికి వదిలిందని పలువురు ఆనందాన్ని వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



అనగానికి మంత్రి పదవి కేటాయించటంతో రేపల్లె రాజ్యలక్ష్మీ థియేటర్ సెంటర్‌లో టపాసులు పేలుస్తున్న తేదేపా నాయకులు



భట్టిప్రోలు రమా గుప్త కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన స్ర్కీన్ ద్వారా వీక్షిస్తున్న అభిమానులు

సభా వేదిక వద్ద కోలాహలం







వేదిక ముందు నందమూరి, నారా కుటుంబ సభ్యులతో హీరో రామ్‌చరణ్

చంద్రబాబు అనే నేను..
ప్రభంజనమై మేమూ..

కేసరపల్లిలో ఘనంగా టీడీపీ కూటమి మహా పట్టాభిషేకం

ప్రజాతీర్పునకు పట్టాభిషేకమైంది. జనం ప్రభంజనమై పండుగలా కదిలింది. అభిమాన కోలాహలం నడుమ కేసరపల్లి జయకేతనమై ఎగరగా, గన్నవరం జనవరమై జేజేలు పలికింది. 'నారా చంద్రబాబు నాయుడు అను నేను..' అనే మాటతో అభిమాన సంబరాలు అంబరాన్నంటాయి. కేసరపల్లిలో బుధవారం ఉదయం జరిగిన టీడీపీ కూటమి ప్రమాణస్వీకార మహోత్సవానికి అతిరథ మహారథులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సినీ ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి



బస్సెక్కిన అభిమానం







చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండగా నందమూరి రామకృష్ణ భావోద్వేగం, బాలకృష్ణ, భువనేశ్వరి అనురాగం, సభావేదిక వద్ద నాగలితో ఓ రైతు ప్రదర్శన



వేదికపై బాలకృష్ణ, రజనీకాంత్ దంపతులు, చిరంజీవి



జనసేన, టీడీపీ, బీజేపీ స్టిక్కరింగ్ స్కూటర్లపై వినూత్నంగా..

పేదలకు.. ఆహా..రం

- పేదల ఆకలి తీర్చనున్న కూటమి ప్రభుత్వం
- అన్న క్యాంటీన్‌లను విధ్వంసం చేసిన వైసీపీ సర్కార్

నరసరావుపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పేదల ఆకలి తీర్చేందుకు నాడు తెలుగుదేశం ప్రభుత్వం అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేసింది. నిత్యం వందలాది మంది పేదల ఆకలిని తీర్చాయి. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో అన్న క్యాంటీన్లకు పూర్వవైభవం రానుంది. అన్న క్యాంటీన్‌ల పునరుద్ధరణ ఫైల్‌పై గురువారం సీఎం చంద్రబాబు సంతకం చేయనున్నారు. మళ్లీ పేదల కడుపు నింపడానికి సీఎంగా చంద్రబాబు రంగం సిద్ధం చేస్తున్నారు.

వైసీపీ అధికారం చేపట్టగానే కక్ష సాధింపు చర్యల్లో భాగంగా పేదల నోటికి అందాల్సిన భోజనంను దూరం చేసింది. అన్న క్యాంటీన్ పథకాన్ని అటకెక్కించింది. వైసీపీ ప్రభుత్వం సాగించిన విధ్వంసం అన్న క్యాటీన్‌లను తాకింది. లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాలను పాడుబెట్టింది. పేదల కడుపు నింపేందుకు ఉపయోగపడిన భవనాలు అధ్వానంగా మార్చేసింది. భవనాల నిర్వహణను సంబంధిత అధికారులు గాలికొదిలేశారు. వీటిలోని భోజన ఏర్పాటుకు వినియోగించే సామాగ్రి మాయమైంది. ప్రభుత్వం ఆస్తిని రక్షించాల్సిన అధికారులు మిన్నకున్నారు. భవనాలలో వ్యర్థాలు పెరుకుపోయాయి. క్యాంటీన్ భవనాలు కనిపించనంతగా పిచ్చి మొక్కలు పెరిగాయి. ఆకలి తీర్చిన భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో పేదలు ఆవేదన వ్యక్తం చేశారు. క్యాంటీన్‌లను తెరవాలని తమ కడుపు నింపాలని పేదల మొరను వైసీపీ ప్రభుత్వం ఆలకించలేదు. అన్న క్యాంటీన్‌లను పునరుద్ధరిస్తానని ఎన్నికల సందర్భంగా సీఎం చంద్రబాబు పేదలకు హామీ ఇచ్చారు. ఈ హామీని అమలుకు చర్యలు చేపట్టారు. అన్న క్యాంటీన్‌ల పునరుద్ధరణ ఫైల్‌పై సంతకం చేస్తుండటంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గుంటూరు మిర్చియార్డులో ధరలు

గుంటూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 30,238 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 30,471 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 12,608 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి పాఠశాలల పునఃప్రారంభం

గుంటూరు(విద్య), జూన్ 12: వేసవి సెలవుల అనంతరం దాదాపు నెలన్నర తరువాత నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జడ్పీ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే తల్లిదండ్రులు విద్యార్థుల్ని పాఠశాలలకు పంపేందుకు సన్నద్ధం అయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పంపిణీ చేసే విద్యాకానుక రవాణా పూర్తిచేశారు. మరోవైపు ఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను గుంటూరు గోరంట్లలోని ప్రభుత్వ పాఠ్య పుస్తకాల డిపోనుంచి పంపిణీ చేశారు.

చంద్రబాబుతో నవ్యాంధ్రప్రదేశ్‌కు భరోసా: కన్నా

సత్తెనపల్లి, జూన్ 12: రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబుతో నవ్యాంధ్ర ప్రదేశ్ భవిష్యత్‌కు భరోసా లభిస్తుందని సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణను బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలు గు ప్రజల సమగ్ర అభివృద్ధికి పునాది వేసిన నాయకుడు చంద్ర బాబు అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాల్గవసారి ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబుకు నియోజక వర్గ ప్రజల తరపున ఆ యన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.పెండింగ్ ప్రాజెక్టులు పూర్తవుతాయన్నారు.

ప్రజలకు జగనాసురుడి నుంచి విముక్తి

- అమరావతి అభివృద్ధే ధ్యేయంగా పాలన
- సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తాం
- మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, జూన్ 12: రాష్ట్రప్రజలకు జగనాసురుడి నుంచి విముక్తి కలిగిందని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బుధవారం మంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం తాడేపల్లిలోని ఆయన గృహంలో మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన సాగిందని, సంక్షేమ పాలన పేరుతో పేదలను దోచేశారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యకపోగా ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి కోట్లాదిరూపాయలు అప్పులు తెచ్చి జేబులు నింపుకున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళటంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో జగన్ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ అమరావతి అభివృద్ధే ధ్యేయంగా నూతన ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఐదేళ్ళ వైసీపీ పాలనలో అమరావతి రాజధానిని అభివృద్ధి చెయ్యకపోగా మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసి ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టారన్నారు. టీడీపీ ప్రభుత్వం గెలవటంతోనే అమరావతి రాజధాని అభివృద్ధి పనలను ప్రారంభించటం జరిగిందన్నారు. జగన్ పాలనలో పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తప్పుడు కేసులు పెట్టి హింసించారన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ని అమలు చెయ్యటంతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రతి సంవత్సరం మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వంలో చేసిన మోసాలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



ప్రమాణస్వీకారం అనంతరం మాట్లాడుతున్న నూతన మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, పయ్యావుల కేశవ్

ఎమ్మెల్యేలకు ట్రాఫిక్ ఇక్కట్లు

చిలకలూరిపేట అర్బన్/ గుంటూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి అశేష జనవాహిని తరలిరావటంతో ప్రకాశం బ్యారేజీపై బుధవారం ఉదయం భారీగా ట్రాఫిక్ జామైంది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గుంటూరు నుంచి బయల్దేరిన వారు ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చాలాసేపు కారులోనే వేచి ఉన్నారు. ఇక చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కారు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకోయింది. దీంతో ఆయన స్థానిక కార్యకర్త సహాయంతో ద్విచక్ర వాహనంపై సభాస్థలికి చేరుకున్నారు. అయితే అప్పటికే ప్రమాణ స్వీకార ఘట్టం ముగియడంతో అందరికీ శుభాకాంక్షలు తెలిపి వెనుదిరిగారు.



స్కూటీ పై వెళుతున్న ఎమ్మెల్యే పుల్లారావు



ప్రకాశం బ్యారేజీ పై కారులోనే వేచివున్న సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

రాష్ట్ర మంత్రి వర్గ కూర్పు అద్భుతం

- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, జూన్ 12: అన్నీ వర్గాలకు న్యాయం చేస్తూ సామాజిక సమతూకం పాటిస్తూ, యువతరానికి పెద్దపీట వేసిన రాష్ట్ర మంత్రివర్గ కూర్పు అద్భుతంగా ఉందని టీడీపీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి మంత్రి వర్గంలో 17 మంది కొత్తవారికి అవకాశం కల్పించడాన్ని సాహసోపేతమైన నిర్ణయం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టికి నిదర్శనం అని జీవీ అభివర్ణించారు. నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రిగా చంద్రబాబు క్యాబినెట్ మంత్రుల ప్రమాణ స్వీకారంతో పాటు అన్ని జిల్లాలు, అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాలకు ప్రాధాన్యం లభించేలా మంత్రుల ఎంపికలో చంద్రబాబు జాగ్రత్తలు తీసుకున్నారని జీవీ కితాబిచ్చారు. సంక్లిష్ట సమయంలో రాష్ట్ర పునఃనిర్మాణం సవాళ్లను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంచుకున్న ఈ జట్టు.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రపథాన నిలుపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పిడుగు పాటుకు రైతు మృతి



సంకుర్రాతి రామస్వామి (పాత చిత్రం)

మాచవరం, జూన్ 12: పిడుగుపాటుకు రైతు మృతి చెందిన ఘటన మండలంలోని పిన్నెల్లి గ్రామంలో బుధవారం సాయం త్రం జరిగింది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా వున్నాయి. గ్రామానికి చెందిన సంకురాత్రి రామస్వామి (34) ట్రాక్టర్‌తో పొలం దున్నేందుకు పొలానికి వెళ్లాడు. పొలం దున్ను తున్న క్రమంలో వర్షం రావడంతో తలదాచుకునేందుకు చెట్టుకింద కు వెళ్తున్నాడు. అంతలోనే ఉరుములు, మెరుపులతో పెద్ద శబ్ధం రావడంతో షాక్‌కు గురై అక్కడే కుప్పకూలిపోయాడు. ఆ సమయంలో పొలాల్లో వున్న ఇరుగుపొరుగు వారు చూసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కొన ఊపిరితో వున్న రామస్వామిని గ్రామంలోకి తీసుకొస్తుండగా మృతి చెందినట్లు స్థానికులు, బంధువులు తెలిపారు. మృతునికి భార్య మల్లేశ్వరితో పాటు ఇద్దరు పిల్లలు వున్నారు. విషయం తెలిసిన బంధువులు, కుటుంబసభ్యులు బోరున విలపించసాగారు.

పలు రైళ్ల పునరుద్ధరణ

గుంటూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): గతంలో జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఆగస్టు నెల 14, 15 తేదీల వర కు రద్దు చేసిన పలు రైళ్లను ఈ నెల 21వ తేదీ నుంచి పునరుద్ధరిస్తూ రైల్వే శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 21వ తేదీ నుంచి నెంబరు. 07628 విజయవాడ - గుంటూరు, నెంబరు. 07786 గుంటూరు - రేపల్లె, నెంబరు. 07873 రేపల్లె - తెనాలి, ఈ నెల 22 నుంచి నెంబరు. 07781 విజయవాడ - మాచర్ల, ఈ నెల 23 నుంచి నెంబరు. 07782 మాచర్ల - విజయవాడ రైళ్లను పునరుద్ధరిస్తున్నట్లు డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ బుధవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుంచి నెంబరు. 07874 తెనాలి - రేపల్లె, నెంబరు. 07875 రేపల్లె - తెనాలి, నెంబరు. 07876 తెనాలి - రేపల్లె, నెంబరు 07787 రేపల్లె - గుంటూరు, నెంబరు. 07887 గుంటూరు - తెనాలి, నెంబరు. 07888 తెనాలి - రేపల్లె రైళ్లను పునరుద్ధరించనున్నట్లు పేర్కొన్నారు ఈ నెల 24 నుంచి నెంబరు 07889 రేపల్లె - మార్కాపురం రోడ్డు, నెంబరు 07890 మార్కాపురం రోడ్డు - రేపల్లె, నెం బరు 07282 తెనాలి - గుంటూరు, నెంబరు 07864 గుంటూరు-విజయవాడ రైళ్లను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	147, 156,167
చికెన్ విత్ స్కిన్	284.00
చికెన్ స్కిన్ లెస్	294.00

బాపట్ల వార్తలు

• బాపట్ల • వేమూరు • రేపల్లె

సరస్వతీ నిలయాలపై నిర్లక్ష్యం

- బాపట్ల మున్సిపల్ హైస్కూల్ విద్యార్థుల ఇబ్బందులు
- నాడు-నేడు పేరిట చెప్పింది ఘనం చేసింది స్వల్పం
- నేటి నుంచి పాఠశాలల పునఃప్రారంభం


టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన బాపట్ల మున్సిపల్ హైస్కూల్ భవనసముదాయం

బాపట్ల, జూన్ 12 : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించారన్న ఏకైక కారణంతో బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లోని భవనసముదాయాన్ని పూర్తి చేయకుండా వైసీపీ పాలకులు వదిలేశారు. దీనివల్ల హైస్కూల్ విద్యార్థులకు చెట్ల కింద చదువులు తప్పటం లేదు. గత ప్రభుత్వంలో నాడు-నేడు పేరిట ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నట్లు ఊకదంపుడు ఉపన్యాసాలు చేశారు. అయితే అధికారులు ఆ దిశగా పనులు మాత్రం చేయలేదనే విమర్శలు సర్వత్రావ్యక్తమౌతున్నాయి. 2018-2019వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంపీ శ్రీరామ్‌మాల్యాద్రి కృషితో ఎస్సీసబ్ ప్లాన్ నిధులు వెచ్చించి బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో యు అకారంలో రెండంతస్థుల భవన సముదాయాన్ని నిర్మించారు. సబ్‌ప్లాన్ నిధులు, 14వ ఆర్థిక సంఘ నిధులు సుమారు 2 కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ భవనం పనులు పూర్తి చేయటానికి ఎన్నికలు రావటంతో అప్పట్లో బ్రేక్ పడింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నాడు-నేడు పేరిట పాఠశాల అభివృద్ధికి రూ.78.57లక్షలు మంజూరు చేసింది. మంజూరు చేసిన నిధులతో కొత్తభవనం పనులు పూర్తి చేయకుండా పాతభవనం మరమ్మతులు, ఇతరపనులకు రూ.53.17లక్షలు మాత్రమే ఖర్చు చేసి, మిగిలిన పనులు చేయకుండా వదిలేశారు. పాఠశాలలో 1050మందికిపైగా విద్యార్థులు ఉండటంతో చాలిచాలని గదులతో ఇబ్బంది పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ అధికారులు రెండోవ విడత నాడు-నేడు కార్యక్రమం ద్వారా కొత్తభవనం పనులు పూర్తి చేయించేందుకు రూ.71.66 లక్షలు మంజూరు చేయించారు. అందులో రూ.44.32 లక్షలు ఖర్చు చేసి గ్రౌండ్ ఫ్లోర్‌లో రూమ్‌లు ఏర్పాటు చేసి తలుపులు పెట్టి తరగతి గదులుగా వినియోగించుకుంటున్నారు. పాతభవనం మరమ్మతులు చేసినప్పటికి స్లాబ్ పెచ్చులూడి పడుతున్నది. విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలోనే అత్యధిక శాతం విద్యార్థులు ఉన్న పాఠశాలగా బాపట్ల మున్సిపల్ హైస్కూల్ ఉంది. గతంలో 1300 మందికిపైగా విద్యార్థులు ఉండేవారు. ప్రస్తుతం 1050 మంది చదువుతున్నారు. దీనిపై అధికారులు దృష్టిసారించి ఈ విద్యాసంవత్సరంలో పనులు పూర్తి చేయించి విద్యార్థులకు వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. నూతన ప్రభుత్వం ఈపనులపై దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

వైసీపీ దాడిలో మాలమహానాడు నేతకు గాయాలు

బాపట్ల, జూన్ 12: బాపట్ల జగన్నాథపురానికి చెందిన మాలమహానాడు రాష్ట్రఅధికార ప్రతినిధి, టీడీపీ నేత శీలం రోజన్‌బాబుపై వైసీపీ శ్రేణులు బుధవారం దాడి చేసి కొట్టారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి వెళ్ళి వచ్చిన రోజన్‌బాబు బాపట్ల కొత్తబస్టాండ్‌లో ఉండగా ఆప్రాంతానికి చెందిన కొంతమంది వైసీపీ వర్గీయులు మూకుమ్మడిగా దాడి చేసి కొట్టారు. స్థానికులు అడ్డుకుని గాయపడిన రోజన్‌బాబును ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు తీసుకెళ్తున్నట్లు ఆయన అనుచరులు తెలిపారు. పార్టీలకు సంబంధంలేదని కేవలం వ్యక్తిగత కారణాలతోనేరెండు వర్గాల మధ్య తోపులాట జరిగి ఉండవచ్చని పట్టణ సీఐ యు.శ్రీనివాసు తెలిపారు.

బాపట్లలో చిరుజల్లులు

బాపట్ల, జూన్ 12 : రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువుతీరి ప్రమాణ స్వీకారోత్సవం పూర్తయిన తర్వాత బాపట్ల నియోజకవర్గంలో మేఘాలు కమ్ముకు వచ్చి పెద్దఎత్తున వర్షించాయి. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. అదేసమయంలో వర్షపు జల్లులతో పార్టీశ్రేణులు సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

- అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శివప్రసాద్

బాపట్ల, జూన్ 12 : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాపట్ల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శివప్రసాద్ కోరారు. బుధవారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. పురవీధులలో నిర్వహించిన ఈ ర్యాలీలో శివప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సుగల పిల్లలను బాలకార్మికులుగానే గుర్తించాలని ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్టప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల లేబర్ ఆఫీసర్ ఆర్.అబ్రహం, సీఫార్డ్ స్వ చ్ఛంద సంస్థ డైరెక్టర్ కొమరబత్తిన రవిప్రదీప్, బడుగు కిషోర్, సీడీపీవో పురుషోత్తం, నాగరాజు, ఐసీ డీఎస్ సిబ్బంది రోజు లీనా, రాము, సులోచన, పారా లీగల్ వలంటీర్లు రవికుమార్, ప్రసాద్, రాజారావు, సముయేలు పాల్గొన్నారు.

● వేమూరు, జూన్ 12 : అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం వేమూరు మండలంలోని చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ఆధ్వర్యంలో 8 బాలల స్నేహ గ్రామాలు అయిన కోడిపర్రు, చావలి, పెరవలిపాలెం, బలిజేపల్లి, వేమూరు, వరహాపురం, జంపని, పోతుమర్రులో అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం గ్రామ బాలల రక్షణ కమిటీ, బాలల పంచాయతీ అధ్యక్షతన ర్యాలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీ మహిళా పోలీసులు, సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్లు, స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ప్రోగ్రాం మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, బాలలని చదివించాలని, వారి ఆశయం తగట్టుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ క్లస్టర్ ఫీల్డ్ కోఆర్డినేటర్స్ కీర్తన, లక్ష్మీపార్వతి, సీఎల్‌సీ వలంటీర్స్ బాలలు పాల్గొన్నారు.


రైల్వేస్టేషన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు


అనగాని మంత్రి పదవి కేటాయించటంతో హర్షం వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులు

మంత్రిగా అనగాని ప్రమాణస్వీకారంతో సంబరాలు

- టపాసులు పేల్చి, స్వీట్లు పంచిన టీడీపీ నాయకులు
- కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు

రేపల్లె, జూన్ 12 : సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ సాధించటంతో ఎన్డీఏ కూటమి నూతన ప్రభుత్వం ఏర్పాటులో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మంత్రి పదవిని కేటాయించారు. బుధవారం కేసరిపల్లిలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేయటంతో రేపల్లె నియోజవర్గంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి మిఠాయిలను పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. వైసీపీ ఐదేళ్ళ పాలనలో నరకయాతన అనుభవించామంటూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. ఎమ్మెల్యే అనగాని మంత్రి కావటంతో వెనుకబడిన తీర ప్రాంతాన్ని మరింత అభివృద్ధి జరుగుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రమాణ స్వీకారంలో అనగాని కుటుంబ సభ్యులైన సోదరుడు శివప్రసాద్, సోదరిలు డాక్టర్ అనగాని మంజుల, డాక్టర్ కమల పాల్గొన్నారు. ఎమ్మెల్యే అనగానికి మంత్రి పదవి రావటంతో అనగానికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ శ్రేణులు రైల్వేస్టేషన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నర్రా సుబ్బయ్య, తాతా ఏడుకొండలు, కేసన వాసు, బొమ్మిడి రామకృష్ణ, కొలసాని రాము, ఓగిబోయిన వెంకట్‌యాదవ్, కొపనాతి రాజశేఖర్, దాసరి వెంకటేశ్వరరావు, కూచిపూడి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారానికి వెళుతున్న సోదరుడు శివప్రసాద్, సోదరిలు డాక్టర్లు మంజుల, కమల

ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన ప్రజలు, అధికారులు

బాపట్ల, జూన్ 12 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి వెళ్ళలేనివారు ఇక్కడ ఉండి వీక్షించేవిధంగా ఎల్ఈడీ టివిలు ఏర్పాటు చేశారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలోని డాక్టర్ బివి.నాథ్ ఆడిటోరియం, విజయలక్ష్మీపురంలోని రోటరీ కల్యాణ మండపం, మార్కెట్ సమీపంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొని వీక్షణ కార్యక్రమం ద్వారా ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించారు.


చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని వీక్షిస్తున్న తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో నేతాజీ, ఏపీఎం శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సలీమా, డ్వాక్రా మహిళలు ప్రజలు

● కర్లపాలెం జూన్ 12 : కర్లపాలెంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య కల్యాణమండపంలో నూతన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం గన్నవరం సమీపంలోని కేసరపల్లి వద్ద బుధవారం ప్రత్యక్ష ప్రసారం ద్వారా అధికారులు, ప్రజలు వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 24 శాఖల మంత్రులు ప్రమాణస్వీకారాన్ని మండలంలోని అధికారులు, డ్వాక్రా మహిళలు, ప్రజలు కన్నుల పండుగగా వీక్షించారు. చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారానికి అతిథులుగా విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మెగాస్టార్ చిరంజీవి, రజనీకాంత్ తదితరులను చూసి ఆనందభరితులయ్యారు. మండలంలోని దమ్మనవారిపాలెంలో మిఠాయిలు పంపిణీ చేశారు. వీక్షణా కార్యక్రమాన్ని ఏపీఎం శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

● భట్టిప్రోలు, జూన్ 12 : చంద్రబాబునాయుడు నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారాన్ని ప్రజలు తిలకించేందుకు అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. మండల ప్రత్యేకాధికారి డాక్టర్ హనుమంతరావు పర్యవేక్షణలో మండల అభివృద్ధి అధికారి మల్లికార్జునరావు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో డిజిటల్ స్క్రీన్‌లను ఏర్పాటు చేయించారు. స్థానిక రమాగుప్త కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ వద్ద నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారాన్ని తిలకించేందుకు ప్రజలు, అధికారులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అదేవిధంగా మండలంలోని ఐలవరం గ్రామంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా స్థానిక ఎన్టీ ఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి జోహారు ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. రాచూరు జమీందారు రాచూరు బాబు ఆధ్వర్యంలో యువకులు భారీ ఎత్తున బాణా సంచాకాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేన నాయకులు సంబరాల్లో పాల్గొన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమాలలో పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● వేమూరు, జూన్ 12 : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం గ్రామాల్లోని ఉత్సాహం పెల్లుబికింది. నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో ఎంపీడీవో శేషగిరిరావు పర్యవేక్షణలో చంద్రబాబు ప్రమాణోత్సవాన్ని లైవ్ షో ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు వేద వచనాలు పలుకుతుండగా మంగళ వాయిద్యాల నడుమ మహిళలు చంద్రబాబునాయుడుకు హారతులు ఇచ్చి బాణాసంచా కాల్చారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అభిమానులు కార్యకర్తలుగా నాయకులు ఒక్కసారిగా కరతాల ధ్వనులు చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, వివిధ విభాగాలకు చెందిన పార్టీ ప్రతినిధులు తెలుగు మహిళ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఇదే విధంగా ప్రతి గ్రామంలోనూ చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కన్నుల పండుగగా జరిపారు. అనేక చోట్ల మిఠాయిలు పంపిణీ చేశారు.


వేమూరులో ప్రమాణ స్వీకారాన్ని వీక్షిస్తున్న మురళీకృష్ణ, ఎంపీడీవో, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది

● కొల్లూరు, జూన్ 12 : ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది వీక్షించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో లక్ష్మీకుమారి ఆధ్వర్యంలో సమావేశ మందిరంలో స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు, సిబ్బందితో పాటు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఘైనేని మురళీకృష్ణ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వీక్షించారు. మండల పరిధిలోని గ్రామాల్లో సైతం సచివాయాలు, పంచాయితీ కార్యాలయాల్లో కంప్యూటర్ల ద్వారా ఆన్‌లైన్‌లో కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రవిబాబు, ఆర్ఐ త్రివేణి, పంచాయతీ కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.


కొల్లూరులో ప్రమాణ స్వీకారాన్ని వీక్షిస్తున్న మురళీకృష్ణ, ఎంపీడీవో, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది

ప్రమాణస్వీకారోత్సవానికి తరలివెళ్ళిన నాయకులు


జెండా ఊపి బస్సు ప్రారంభిస్తున్న పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు తదితరులు

బాపట్ల, జూన్ 12 : ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా బుధవారం బాపట్ల నియోజకవర్గం నుంచి పార్టీశ్రేణులు పెద్దఎత్తున తరలి వెళ్ళారు. నియోజకవర్గంలోని బాపట్ల పట్టణ, మండలంతోపాటు కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలు నుంచి మొత్తం 4 బస్సులను ఏర్పాటు చేశారు. నియోకవర్గ టీడీపీ కార్యాలయం వద్ద నుంచి బయలుదేరిన బస్సును పట్టణ పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లంసరోజనీలు జెండా ఊపి ప్రారంభించారు. ప్రమాణస్వీకారోత్సవానికి వెళ్ళేవారందరికి పాస్‌లు అందజేశారు. చంద్రబాబుకు జేజేలు పలుకుతూ పార్టీశ్రేణులంతా ప్రమాణస్వీకారోత్సవానికి వెళ్ళారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి, కూచిపూడి ఝాన్సీరాణి, జి.గిరిజారాణి, దగ్గుమల్లి రాణి, షేక్.నజ్మా, కుట్టుబోయన రమేష్, పల్లం జీవన్, పద్మ, కూచిపూడి జామవా, కొండలు తదితరులు ఉన్నారు.

పిట్టలవానిపాలెంలో...

పిట్టలవానిపాలెం, జూన్ 12 : ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బుధవారం మండలంలోని సంగుపాలెం గ్రామం నుంచి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి ఆధ్వర్యంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పిలుపుమేరకు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిపి జెండా ఊపి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు బర్మాపీటర్, బర్మా దిలీప్, జి.బాబురావు, బర్మా రాజారత్నం, చందోలు రవి, ఎం.నిఖిల్, బర్మాచంటి, శామ్యేలు, స్టాలిన్, మహిళ నాయకులు సరోజనీ, ఝాన్సీ పాల్గొన్నారు.

అదేవిధంగా మండల జనసేన పార్టీ అధ్యక్షుడు హుస్సేన్ బేగ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పిలుపు మేరకు జనసేన నాయకులు, కార్యకర్తలు, చందోలు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి తరలివెళ్ళారు. మండలం నుంచి 14 గ్రామపంచాయతీలకు చెందిన కూటమినాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రమాణ స్వీకారానికి తరలివెళ్ళారు. పిట్టలవానిపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఆయా గ్రామపంచాయతీ, వివిధ కార్యాలయాలలో ప్రమాణస్వీకారం ప్రేక్షకులు వీక్షించేందుకు టీవీలను ఏర్పాటు చేశారు. పార్టీ నాయకులు, ప్రజలు, అధికారులు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని టీవీలలో వీక్షించారు.


ప్రమాణస్వీకారానికి తరలి వెళుతున్న పిట్టలవానిపాలెం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు

బాపట్ల రథం బజారులో పెద్ద ఎత్తున సంబరాలు


బాపట్ల రథంబజారులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న మున్సిపల్ మాజీ ఛైర్మన్ నరాలశెట్టి ప్రకాశరావు తదితరులు

బాపట్ల,జూన్ 12 : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రిగా కొణిదల పవన్ కళ్యాణ్‌ల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని పురస్కరించుకొని బాపట్ల రథం బజారులో బుధవారం సాయంత్రం సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ నరాలశెట్టి ప్రకాశరావు ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు పెద్ద ఎత్తున మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, బీజేపీ నాయకులు కొర్రా రామకృష్ణ, బండి శ్రీనివాసరావు, రాయుడు, రాము, అనీల్, వెంకటసుబ్బయ్య, మామిడాల సాంబశివరావు, జీవి.బ్రహ్మం, ధర్మారావు, సాంబశివరావు, భాస్కరరావుపాల్గొన్నారు.


ఇంటింటికి స్వీట్ ప్యాకెట్‌లు పంపిణీ చేస్తున్న నామన వెంకట శివన్నారాయణ

● బాపట్లటౌన్, జూన్ 12 : రాష్ట్రంలో నూతన ప్రభుత్వం నవశకానికి నాంది అని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి నామన వెంకట శివన్నారాయణ అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భంగా మండలంలోని కొండుభొట్లవారిపాలెం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జెండా ఆవిష్కరించి ప్రతి ఇంటికి స్వీట్ బాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఆరాచకపాలన కొనసాగిందని, ప్రజలపై, టీడీపీ, జనసేన కార్యకర్తలపై అనేక దాడులు జరిగాయన్నారు. నియోజకవర్గంలో టీడీపీ, జనసేన,బీజేపీ కార్యకర్తలు, ప్రజలు ఎటువంటి దాడులకు పాల్పడకుండా సంయమనం పాటించాలన్నారు. రాష్ట్రాభివృద్ధి ఎన్డీయే కూటమితోనే సాధ్యమని తెలిపా రు. అనంతరం బాణాసంచా కాల్చి గ్రామంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

● బాపట్ల, టౌన్ 12 : మండలంలోని ఈతేరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు బుధవారం పెద్దఎత్తున సంబరాలు చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం చేయటంతో మండల పార్టీ మహిళా అధ్యక్షురా లు, మాజీ ఎంపీటీసీ కాగిత నాగభూషణమ్మ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబుతోపాటు మంత్రిమండలి ప్రమాణ స్వీకారం చేయటంపై హర్షం వ్యక్తం చేశారు. నాయకులు మన్నె సాంబయ్య, ఆనంద్‌పాల్, కట్టా సురేష్, బి.సుబ్బారావు, కె.రాధాకృష్ణ, కె.సుదర్శన్, టి.అనీల్, కె.వెంకటేశ్వర్లు, బి.అంకినీడు,కె.సునీల్ పాల్గొన్నారు.


ఈతేరు గ్రామంలో కేక్‌కట్ చేస్తున్న కాగిత నాగభూషణమ్మ తదితరులు

● బాపట్ల, జూన్ 12 : పట్టణంలోని నరాలశెట్టివారిపాలెంలో జనసైనికులు బుధవారం పెద్దఎత్తున సంబరాలు చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రిగా కొణిదల పవన్‌కళ్యాణ్ ప్రమాణస్వీకారోత్సవం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ ఛైర్మన్ నరాలశెట్టి ప్రకాశరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. రెండు దశాబ్దాల తర్వాత బాపట్ల నియోజకవర్గంలో కూటమి బలపరిచిన వేగేశన నరేంద్రవర్మను అందరి సహకారంతో అత్యధిక మెజార్టీతో గెలిపించటం జరిగిందన్నారు. ఎన్డీయే ద్వారా నియోజకవర్గానికి మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వేమూరులో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న విజయ్‌బాబు

● వేమూరు, జూన్ 12 : ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం వేమూరులో తెలుగు మహిళలు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి, చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం జరిపారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు గంటా స్వాతి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి విజయబాబు గంటా రమాదేవి, వేమూరు మురళీకృష్ణ, అన్నే సుశీల పలు గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


చుండూరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పార్టీ నాయకులు

● చుండూరు జూన్ 12 : ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బుధవా రం మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలు, దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. వలివేరులో టీడీపీ బాపట్ల పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు తమ్మా శివారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఇక్కడి లలితాంబ దేవాలయంలో భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. మండూరు, చుండూరు, మోదుకూరు, యడ్లపల్లి, వేటపాలెం, పెదగాదెలవర్రు, చినగాదెలవర్రు, పెనుకుదురుపా డు తదితర గ్రామాల్లో సచివాయాలను, కూడలి ప్రాంతాల్లో ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పా టు చేసి చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు గ్రామాల్లో స్వీట్లు పంపిణీ చేశారు.

వివాహిత అనుమానాస్పద మృతి

చుండూరు జూన్ 12 : మోదుకూరుకు చెందిన వివాహిత రాచపూడి లక్ష్మీనిరీష (31) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు చుండూరు సీఐ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. మోదుకూరుకు చెందిన రాచపూడి జితేంద్రతో తొమ్మిది సంవత్సరాల క్రితం కొల్లిపర మండలం మున్నంగికి చెందిన లక్ష్మీనిరీషకు వివాహం జరిగింది. వీరికి ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. సోమవారం లక్ష్మీనిరీష ఇంట్లో ఆకస్మికంగా మృతి చెంది ఉండగా కుటుంబ సభ్యులు గుర్తించారు. ఈ విషయాన్ని తీర్థయాత్రలో ఉన్న మృతురాలి తల్లికి సమాచారం అందించారు. ఆమె తీర్థయాత్రల నుంచి వెంటనే బయలుదేరి మంగళవారం రాత్రి వచ్చి ఫిర్యాదు చేయడంలో కేసును అనుమానాస్పద మృతిగా నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు.

పురుగు మందు తాగిన వృద్ధురాలు

చుండూరు, జూన్ 12 : తన పొలం అక్రమ రిజిస్ట్రేషన్‌కు గురైందన్న బాధతో ఓ వృద్ధురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం దుండిపాలెంలో జరిగింది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన కొలకలూరి రాణి (65)కి ఉన్న 60సెంట్ల భూమిని అక్రమంగా ఆమెకు తెలియకుండా రిజిస్ట్రేషన్ జరిగిందన్న ఆవేదనతో బుధవారం ఆ పొలం ప్రాంతానికి వెళ్ళి పురుగుల మందు తాగింది. ఇది గుర్తించిన స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

చంద్రబాబు ప్రమాణాన్ని తిలకించి..పులకించారు

- స్ర్కీన్‌పై చూసి కేరింతలు కొట్టిన మహిళలు
- పలుచోట్ల శ్రేణుల సంబరాలు

అద్దంకి, జూన్ 12 : మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాలను వీక్షించేందుకు అద్దంకి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణ లో ఏర్పాటు చేసిన స్ర్కీన్ పై ఎబిఎన్ లో వచ్చిన లైవ్ ను పెద్ద ఎత్తున మహిళలు, టీడీపీ శ్రేణులు హాజరై తిలకించారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మంత్రిగా ప్రమాణం చేసే సమయంలో ఒక్కసారిగా మున్సిపల్ కౌన్సిలర్‌లు, శ్రేణులు లేచి నిలబడి కేరింతలు కొట్టారు. కౌన్సిలర్‌లు కంపా రజనీ, రంగిశెట్టి సుభాషిణి, విజయలక్ష్మి, రమేష్, మాగులూరి తిరుపతమ్మ, జహీరా, సీతమ్మ, కమీషనర్ సత్యనారాయణ, మేనేజర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఇళ్ళ లో సైతం రవికుమార్ ప్రమాణాన్ని టీవీల ద్వారా వీక్షించారు. కూడళ్లలో బాణ సంచా కాల్చారు. దీంతో అద్దంకి పట్టణం మొత్తం పులకించింది.

సంతమాగులూరు నుంచి..

సంతమాగులూరు : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా సంతమాగులూరు మండలం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి కూటమి శ్రేణులు పుట్టావారిపాలెం అడ్డరోడ్డుకు చేరుకుని అక్కడి నుంచి ర్యాలీగా కృష్ణాజిల్లా గన్నవరం వద్ద కేసరపల్లికి చేరుకున్నారు.

తిలకిస్తున్న ప్రజలు

పంగులూరు : ముఖ్యమంత్రిగా చంద్రబాబుతో పాటు మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. కొ న్ని గ్రామాలలో టీడీపీ నేతలు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ ద్వారా చూసేందుకు ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు మంత్రి పదవి లభించడంపై ప్ర జలు హర్షం వ్యక్తం చేశారు. తమ ప్రియతమ నేత ప్రమాణాన్ని చూసేందుకు పలువురు విజయవాడ వెళ్లారు.

చినగంజాంలో..

చినగంజాం : గ్రామ పంచాయతీ, ఎపీఈడీవో కార్యాలయం, పలు చోట్ల ఏర్పాటు చేసిన ఎల్ఈడీ టీవీలలో చంద్రబాబు ప్రమాణ స్వీ కారోత్సవాన్ని అధికారులు, ప్రజలు తిలకించారు. తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్రబాబు, ఎంపీడీవో యూబీ వరప్రసాద్, ఎస్ఐ శ్రీనివాసరావు, అధికారులు, వీఆర్వోలు, టీడీపీ నాయకులు శ్రీనివాసరావు, సంతరావూరు, చినగం జాం తదితర గ్రామాల్లో యార్లగడ్డ లక్ష్మి, సురేష్, నాగరాజు, సర్పంచ్ రాయని చిన్న తిలకించారు. కొత్తపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని భా గ్యనగర్‌లో టీడీపీ గ్రామ అధ్యక్షుడు రేవు నాం చార్లు కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు.



అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో బాబు ప్రమాణాన్ని చూస్తున్న ఉద్యోగులు, మహిళలు

చంద్రబాబు ప్రమాణస్వీకారోత్సవానికి టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో నాయకులు టీ.జయరావు, వెంకయ్య అజాద్, కత్తి లాజర్, వెంకటరావు, రాజశేఖర్, నరహరిగోపి, వెంకటేశ్వరరావు, అనంత వెంకటేశ్వరారవు, మహేష్, వి శ్వేశ్వరరావు, గంటా నరసింహారావుకు ఎంపీడీ వో వరప్రసాద్ పాసులు అందజేయగా వెళ్లారు.

చీరాలలో ఏర్పాట్లు

చీరాల, జూన్ 12 : ఎన్ఆర్ పీఎం హైస్కూల్ ప్రాంగణంలోని ఓపెటీ (ఓపెన్ ఎయిర్ థియేటర్లో) బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని తిలకించేందుకు ఎల్ఈడీ స్ర్కీన్‌ను ఏర్పాటు చేశారు. ఉద్యోగులు, కూటమి శ్రేణులు కార్యక్రమాన్ని వీక్షించాయి. ఈ ప్రత్యేక కార్యక్రమానికి నియోజవకర్గ ప్రత్యేక అధికారిగా డీఎస్‌వో విలియమ్స్ బాధ్యతలు నిర్వర్తించారు. సొంత వాహనాల్లో మరికొందరు వెళ్లారు. పాసులు అందనివారు కొందరు కార్యక్రమానికి హాజరయ్యేందుకు తరలివెళ్లారు. ట్రాఫిక్ నేపథ్యంలో కొందరు చేరలేకపోయామ ని చెప్పారు. టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన ముఖ్యులు వెళ్లగా, ఆహ్వాన పాసులు అం దని కొందరు అసంతృప్తి చెందారు.



కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్‌లు, టీడీపీ నేతలు

మార్టూరులో..

మార్టూరు : ముఖ్యమంత్రిగా చంద్రాబు ప్రమాణాన్ని మండల టీడీపీ శ్రేణులు ఎల్ఈడీ టీవీల్లో తిలకించారు. ఎంఈవో కార్యాల యం, మార్కెట్ యార్డులో ఉన్న రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన టీవీలలో ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించి ఆనందించారు. నాగరాజుపల్లిలోని సచివాలయంలో ప్రసారం చూసేందుకు వచ్చిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. బాణసంచా కాల్చి నినాదాలు చేశారు. అన్ని గ్రామాల్లో కూటమి శ్రేణులు ప్రమాణస్వీకారోత్సవాన్ని చూశారు.

పర్చూరు : ముఖ్య మంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రజలు బుధవారం ఉత్సాహంగా వీక్షించారు. బొమ్మల సెంటర్ కూడలిలో ప్రజలు వీక్షించేందుకు భారీ స్కీన్‌లను ఏర్పాటు చేశారు.





విజయవాడకు తరలివెళ్తున్న సంతమాగులూరు, చినగంజాం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు



బొమ్మల సెంటర్‌లో ప్రమాణస్వీకారాన్ని వీక్షిస్తున్న ప్రజలు



సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

మంత్రి రవికుమార్

అద్దంకి, జూన్ 12 : తనకు మంత్రి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు 5సార్లు ఎమ్మెల్యేగా తనను గెలిపించిన మార్టూరు, అద్దంకి నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని మంత్రి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంత్రిగా ప్రమాణం చేసిన తరువాత ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వరుసగా గెలిపిస్తూ ఆదరించిన రెండు నియోజకవర్గాల ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన శక్తి మేర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకునే అవకాశం కలగటం అదృష్టంగా భావించి అవసరమైన మేరకు పనిచేస్తానన్నారు. అద్దంకి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. మంత్రిగా ఎదిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

బడి ఈడు పిల్లలను చదివించండి

చీరాలటౌన్, జూన్ 12 : బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు కచ్చితంగా చదివించాలని తద్వారా వారు ఉన్నతంగా ఎదుగుతారని ఎంఈవో-2 సుధారాణి పేర్కొన్నారు. బుధవారం చీరాల మండల పరిధిలోని సీతానగర్ ఎంపీపీ స్కూల్‌లో పేరెంట్స్ కమిట ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాలను వివరించారు. గురువారం నుంచి పాఠశాలలు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీడీపీ నేత దశరథరామయ్య మృతి

పంగులూరు, జూన్ 12 : చందలూరు గ్రామ పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు, టీడీపీ మండల నాయకుడు బెల్లంకొండ దశరథరామయ్య (66) బుధవారం ఉదయం మరణించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య రాయవేలూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం కన్నుమూశారు. ప్రజా సేవలో అందరికీ అందుబాటులో ఉంటూ వివాదరహితునిగా, సౌమ్యుడిగా పేరు పొందారు. ఆయన మృతితో గ్రామంలో విషాదం అలముకుంది. దశరాథరామయ్య అంత్యక్రియలు గురువారం ఉదయం చందలూరులో జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.



దశరథరామయ్య

దోమల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

ఇంకొల్లు, జూన్ 12 : విషజ్వరాలబారిన పడకుండా దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.అంజలి సూచించారు. మలేరియా మాసోత్సవం సందర్భంగా ఆమె పలు సూచనలు చేసారు. సీజనల్‌వారీగా వచ్చే విషజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, తొట్లను వారంవారం శుభ్రం చేయాలని, దోమతెరలను వాడాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కోటేశ్వరరావు, ఏఎన్ఎంలు, ఆశా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇడుపులపాడులో నేడు విద్యుత్ కోత

ఇంకొల్లు, జూన్ 12 : ఇంకొల్లు మండలంలోని ఇడుపులపాడు సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రామకృష్ణ తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా ఇడుపులపాడు, నాగండ్ల, సూదివారిపాలెం, సుబ్బారెడ్డిపాలెం, అంకిరెడ్డిపాలెం, పూసపాడు, వంకాయలపాడు, దగ్గుబాడు గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రజాప్రయోజనాలే లక్ష్యం : ఆమంచి

వేటపాలెం(చీరాల), జూన్ 12 : ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ప్రణాళికా బద్ధంగా పనిచేద్దామని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. పందిళ్లపల్లిలోని తన నివాసంలో బుధవారం నాయకులు, కార్యకర్తలతో ఆమంచి సమీక్ష నిర్వహించారు. ఎన్నికలలో గెలుపు, ఓటములు సహజమన్నారు. అయితే ప్రజలకు మెరుగైన సేవలు అందేందుకు మనవంతు కర్తవ్యం నిర్వర్తించాలన్నారు. ఎన్నికల కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అందుకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంసెట్‌లో ఇంకొల్లు విద్యార్థుల ప్రతిభ

ఇంకొల్లు, జూన్ 12 : ఎంసెట్ ఫలితాల్లో ఇంకొల్లు ఆదర్శ విద్యార్థులు మంచి ర్యాంక్‌లు సాధించి ప్రతిభ కనబరిచారని ఆదర్శ జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్ తెలిపారు. జే కార్తీక్ 7,456, పీ పవిత్ర 11,443, పీ విష్ణుప్రియ 21,549 ర్యాంకులు సాధించగా, వారిని అభినందించారు.

ప్రమాణ స్వీకారోత్సవ పండగ

- గ్రామాల్లో భారీగా భోజనాలు
- భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ఏర్పాటు
- మేదరమెట్లలో శ్రేణుల బైక్‌ర్యాలీ

మేదరమెట్ల, జూన్ 12: ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణస్వీకారం నేపథ్యంలో బుధవారం కొరిశపాడు మండలంలో పండగ వాతావరణం నెలకొంది. పలుగ్రామాల్లో తెలుగు దేశం పార్టీ శ్రేణులు కేక్ కటింగ్‌లతో పాటు భారీగా భోజనాలు ఏర్పాటు చేశారు. అలాగే అక్కడ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. కేరింతలు కొట్టారు. మేదరమెట్లలోని ప్రైవేటు కల్యాణ మండపంలో మండల పరిషత్ అధికారులు, టీడీపీ కేడర్ కలిసి భారీ ఎల్ఈడీ స్ర్కీన్ ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు. బాబు, అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్ ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు కార్యకర్తలు చప్పట్లు ఈలలతో హాల్ మార్మోగిపోయింది. అనంతరం అధికారులకు, కార్యకర్తలకు భోజనాలు అందజేశారు. సాయంత్రం మేదరమెట్లలో యువకులు, గ్రామస్థులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సమతావాణి, ఎమ్మార్వో బీ.సుశీల ఇతరు అధికారులతోపాటు టీడీపీ సీనియర్ నాయకులు మన్నే రామారావు, పార్టీ మండల అధ్యక్షులు జాగర్లమూడి జయకృష్ణ, మేదరమెట్ల శ్రీనివాసరావు, చెన్నుపాటి హరిబాబు, మందా నాగేశ్వరరావు, చింతం సుబ్బారావు, సాదినేని మస్తాన్‌రావు, జాగర్లమూడి వీరాంజనేయులు, తల్లపనేని శ్రీనివాసరావు, ఆర్.బ్రహ్మా య్య, చావా రాజేష్, నాదేండ్ల కోటేశ్వర రావు, బాలినేని కిషోర్ పాల్గొన్నారు.



ప్రమాణాన్ని వీక్షిస్తున్న అధికారులు, టీడీపీ నాయకులు

రావినూతలలో ఘనంగా..

రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ క్రికెట్ గ్రౌండ్‌లో తెలుగుదేశం పార్టీ నేతలు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మంత్రిగా ప్రమాణం చేసిన నేపథ్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచారు. పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. అలాగే 800 మందికిపైగా భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కారసాల నాగేశ్వరరావు(బాబు), మోపర్తి లక్ష్మీనారాయణ, అనుబ్రోలు ప్రభాకర్ పాల్గొన్నారు.

పాత శివాలయంలో మొక్కులు తీర్చుకున్న శ్రేణులు

అద్దంకి, జూన్ 12 : టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం, అద్దంకి ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ మరోసారి విజయం సాధించటం, మం త్రిగా ప్రమాణం చేయటం తో అద్దంకి పట్టణంలోని పలువురు పాత శివాలయంలో మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని 13 వ వార్డు కు చెందిన యువతి శ్రీవల్లి బుధవారం పాత శివాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. 18వ వార్డు కు చెందిన టీడీపీ నేత స్వరాజ్‌కుమార్ కూడా పాత శివాలయం లో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు.

